- ముఖ్యమంత్రి రేవంత్‌కు పాలమూరులో ఎదురుదెబ్బ
- తెలంగాణలో పార్టీ మారిన అభ్యర్థులకు పరాభవం
- రాష్ట్రంలో మళ్లీ గెలిచిన సిట్టింగ్‌లు నలుగురే
- బీజేపీకి యూపీ దెబ్బ.. ఆదుకున్న దక్షిణాది రాష్ట్రాలు
- ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందులు

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 5.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 342 ‖ వెల (Price) రూ.6.50 | చతుర్దశి

సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-48. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి రాత్రి 7-54 వరకు. నక్షత్రం: కృత్తిక రాత్రి 9-16 వరకు. వర్జ్యం: ఉదయం 9-56 నుంచి ఉదయం 11-27 వరకు. రాహుకాలం: పగలు 12-14 నుంచి పగలు 1-52 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-48 నుంచి పగలు 12-40 వరకు. అమృతకాలం: రాత్రి 7-00 నుంచి రాత్రి 8-30 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

గెలిచి ఓడిన మోదీ పార్టీ!

లోక్‌సభ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ దాటని బీజేపీ.. తీన్‌సా చేరని ఎన్డీయే

వందలోపే కాంగ్రెస్.. మిత్రులతో కలిపి 233.. ఓటరు విలక్షణ తీర్పు

ఏపీలో టీడీపీ కూటమి ఘన విజయం.. జగన్ భావోద్వేగం.. రాజీనామాను ఆమోదించిన గవర్నర్

ఒడిశాలో ఒడిసిన నవీన్ పట్నాయక్ శకం.. తెలంగాణలో జాతీయ పార్టీలకే దక్కిన ఎంపీ సీట్లు

కాంగ్రెస్-బీజేపీలకు చెరో 8.. హైదరాబాద్ మజ్లిస్‌కే.. బీఆర్ఎస్‌కు దక్కని లోక్‌సభ స్థానాలు

వారణాసిలో మోదీకి భారీగా తగ్గిన మెజార్టీ

అయోధ్య సీటులో 45వేల ఓట్ల తేడాతో బీజేపీ ఓటమి

రాయ్‌బరేలి, వయనాడ్ రెండుచోట్లా గెలిచిన రాహుల్

ఇండోర్ బీజేపీ అభ్యర్థికి 11.75 లక్షల రికార్డు మెజార్టీ

ఓటమిపాలైన స్మృతి, మేనక, అధీర్ రంజన్, దిగ్విజయ్

చెన్నై సౌత్ బరిలో భంగపడిన మాజీ గవర్నర్ తమిళిసై

ఎన్డీయే			293
బీజేపీ	టీడీపీ	జేడీయూ	ఇతరులు
241	16	12	24
ఇండియా			**233**
కాంగ్రెస్	ఎస్పీ	టీఎంసీ	ఇతరులు
99	37	29	68
ఇతరులు			**17**
స్వతంత్రులు	వైసీపీ	బీజేడీ	ఇతరులు
7	4	1	5

న్యూఢిల్లీ, జూన్ 4: 'అబ్‌కీ బార్ చార్‌సా పార్' నినాదం ఫలించలేదు. రామమందిర నిర్మాణం ఓట్లు కురిపించలేదు. మతపరమైన అంశాలు ప్రభావం చూపలేదు. భావోద్వేగ ప్రసంగాలను జనం నమ్మలేదు. ఆయువుపట్టు లాంటి హిందీ బెల్ట్ హ్యాండ్ ఇచ్చింది. ఫలితం.. బీజేపీకి గట్టి షాక్ తగిలింది. ఒంటరిగా 370 స్థానాలు సాధిస్తామన్న బీజేపీ 240 దగ్గరే నిలిచిపోయింది. 400కు పైగా గెలుస్తామన్న ఎన్డీయే కూటమి 290 సీట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవసరమైన బొటాబొటి మెజారిటీని మాత్రమే దక్కించుకుంది. పదేండ్ల బీజేపీ పాలనపై జనంలో ఉన్న అసంతృప్తి ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఎక్కడైతే బీజేపీకి ఎదురులేదని అనుకున్నారో అక్కడే వెనుకబడింది. ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ అయితే ఎన్డీయేకు దక్కింది కానీ ప్రాంతీయ పార్టీలపై ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడింది.

బీజేపీకి దక్కని మ్యాజిక్ ఫిగర్

గత రెండుసార్లు ఎన్డీయే కూటమిగా బీజేపీ అధికారం చేపట్టినప్పటికీ ఆ పార్టీకి సొంతంగా మ్యాజిక్ ఫిగర్ దక్కింది. 2014లో 282 స్థానాలను, 2019లో 303 స్థానాలను దక్కించుకున్న బీజేపీ ఈసారి భారీగా సీట్లను కోల్పోయింది. 240 సీట్లకే ఆ ›5వ పేజీలో



చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లకు కేసీఆర్ అభినందన

కేంద్రంలో దోబూచులాట!

మారుతున్న రాజకీయ సమీకరణాలు.. మిత్రులు 'చే'యిస్తే బీజేపీకి కష్టకాలమే

ఇప్పటికే రంగంలోకి ఇండియా కూటమి!.. మద్దతు కోసం రహస్య మంతనాలు

పాత మిత్రులు బాబు, నితీశ్‌కు గాలం?.. రంగంలోకి పవార్, డీకే, కేసీ వేణుగోపాల్

'ఇండియా'కే మద్దతన్న మమతాబెనర్జీ.. ప్రభుత్వ ఏర్పాటుపై పవన్‌ఖేరా థీమా

భాగస్వామ్య పక్షాలతో సమావేశం అవుతున్నామన్న మల్లికార్జునఖర్గే ›2

ఏపీలో కూటమి జయభేరి

135 అసెంబ్లీ స్థానాలు టీడీపీ కైవసం.. 9న సీఎంగా బాబు ప్రమాణం!

పిఠాపురంలో పవన్.. పోటీ చేసిన 21 చోట్ల జనసేన జయకేతనం

11 స్థానాలకే వైసీపీ పరిమితం.. 8 చోట్ల బీజేపీ అభ్యర్థుల గెలుపు

లోక్‌సభ స్థానాల్లో టీడీపీ-16, బీజేపీ-3, జనసేన-2, వైసీపీ-4 ›10

ఖమ్మం టీడీపీ ఆఫీసులో కాంగ్రెస్ మంత్రి తుమ్మల సంబురాలు

కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ గెలుపు

ఉప ఎన్నికలో శ్రీగణేశ్ విజయం ›2

నష్టపుటేరులు

స్టాక్ మార్కెట్లకు మోదీ షాక్

ఒక్కరోజే 31 లక్షల కోట్లు ఆవిరి

భీకర నష్టాల్లో మార్కెట్ సూచీలు

అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు

సెన్సెక్స్ 4,390 పాయింట్లు

నిఫ్టీ 1,379 పాయింట్లు క్షీణత

21% నష్టపోయిన అదానీ షేర్లు ›11

అనురన్ ఘోష్‌కు ఆలిండియా 77

నీట్ యూజీ ఫలితాల్లో తెలంగాణ సత్తా

ఎస్టీకోటాలో టాప్ 2 ర్యాంకులు మనోళ్లవే ›11

గ్రూప్-1 పరీక్షపై రోజుకో నిబంధన

హాల్‌టికెట్‌లో అభ్యర్థి ఫొటో

అతికించాలనడంపై మండిపాటు ›11

ఫీనిక్స్‌లా తిరిగిలేస్తాం

పార్లమెంట్ ఫలితాలు నిరాశ పరిచాయి

ఎట్టిపరిస్థితుల్లోనూ కుంగిపోయేది లేదు

ప్రజాసమస్యలపై పోరాడుతూనే ఉంటాం

24 ఏండ్లలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశాం

రెండుసార్లు ప్రభుత్వాలను ఏర్పాటుచేశాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ›2

ఆటుపోట్లు కొత్తకాదు

ఫలితాలపై నిరాశ చెందాల్సిన పనిలేదు

రాష్ట్ర ప్రయోజనాల కోసం శ్రమిస్తాం: హరీశ్ ›2